మా కృతులు

ఆత్మకథ ౨ భా.	రు	౭—౦—౦
రాష్ట్రగానము	రు	౧—౦—౦
ధర్మజ్యోతి	రు	౧—౦—౦
అమరజ్యోతి	రు	౦—౬—౦
పెద్దకాపు	రు	౧—౦—౦
ఆత్మార్పణము	రు	౧—౦—౦
తపస్సిద్ధి		ఉచితము
షతిగపంట		అచ్చులో

తుమ్మల సీతారామమూర్తి చౌదరి
బోర్డుహైస్కూల్ పండితుడు
అప్పికట్ల (గుంటూరు జిల్లా)

ఆత్మార్పణము

★

అభినవ తిక్కన
తుమ్మల సీతారామమూర్తి చౌదరి

★

ప్రకాశకులు :
రామమోహన గ్రంథమాల
యనమలకుదురు - విజయవాడ

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

మొదటి కూర్పు ౧౯౩౭
రెండవ కూర్పు ౧౯౫౦
వెల రు ౧—౦—౦

భారతీ ప్రెస్, తెనాలి, 1950

నివేదనము

ఆది విభవసంవత్సరము. వడకారు, మునిమాపు. నెయ్యురతో నూరివెలుపలిపచ్చికబయళ్లలో నా యసివాలు. మేము ముచ్చటలలో మునిఁగి తేలుచుంటిమి. మాయెలమి సోఁడు ముట్టుచున్నది. ఇంతలోఁ జెంత నున్న మావిగున్నపైఁ జెరలాడుపెంటిగువ్వ నొకయెఱుకు దంట — కంటితడి యెఱుం గని మొండికట్టె వాఁడికట్టియం బఱిపి తనపొట్టం బెట్టుకొనె. కట్టా! యని మే మట్టె లేచితిమి. ఘోషించితిమి. రోషించి తిమి. దూషించితిమి. మే లే మున్నది? రిత్తకు రిత్త.

తొడ్తోఁ దిక్కనార్యుని "లుబ్ధకపోతోపాఖ్యానము" మా తలఁపునం బాఱె. "ఈపిట్టకథకు వలయుమార్పులు చేర్పులుం గూర్చి యిట్టి కట్టెఁడితనంబుపై జనంబులకు నేవ గింపు వొడమ నీ వొకకబ్బంబు నుడువు టెంతయు లెస్సగదా" యని నెచ్చెలికాండ్రు న న్నెచ్చరించిరి. ఆ యావేశములో నాదిటవులేమి న్మఱచి యే నందుల కియ్యకొని యపుడ గ్రంథారంభ మొనరించితి. వాణీకటాక్ష బలంబున నలఁతి ప్రొద్దునకే యీకృతి నిట్లు సంతరింప నయితి యైనది. ఇందు మాకోరుకు లెంతవ ట్టీడేఱెనో చదువరులకే యెఱుక.

ప్రాచేతసుని రామాయణరచనకుంబోలె నా యీ చేఁతకు విషాదజనక మగు నిషాదచేష్టితమే మూలకారణ మనిన నాపద్యసూచనలో నధికోపమాదోష మున్న దని

యాలంకారికు లపహసింతురు గాఁబోలు. కానిండు. ఎవరిబిడ్డ వారికి ముద్దు.

ఇయ్యది ముగియుటయే తడవుగ భారతీపత్రికలోఁ దత్సంపాదకుల యాదరాతిశయమ్మున ముద్రిత మగుటంజేసి తెలుఁగుమాగాణములో నెంతేని వ్యాప్తి నందుభాగ్యము వడసినది. దేశోద్ధారకుని యీయుపకృతి మఱవఁజాల.

ఎసలిక యస ద్దై యున్నను దల్లిపలుకుపైఁ గలతగుల మునంజేసి వేసట నాక దీనికిఁ దగుప్రస్తావన వ్రాసి యిచ్చిన ఆండ్ర శేషగిరిరావు బి. ఏ. గారికిఁ గృతజ్ఞతాపూర్వకములు కేలుమోడ్పులు.

తెలుఁగు వారీ కృతికిఁ బ్రేమపూర్వక స్వాగతము పల్కి యితోఽధికభాషాసేవకు నన్నుఁ బురికొల్పుదురు గాత!

౧-౫-౩౨

—రచయిత

ప్రస్తావన

"కలదే యిమ్మెయిపౌరుషంబు జగతిన్ గారుణ్య మేపార ని
ష్ఫలుఁ గిట్టిచ్చెనె మేను నాదుచరితంబుల్ నిందకుం బట్టులై
తలఁపన్ వచ్చిన నింత కీడగునె యేతత్క్రూరతా ఘోరచే
ష్టలు మానంగలవాఁడఁ బక్షి గురువై సంధించె సద్బోధమున్

—కవిబ్రహ్మ

కథ ఒకదివము, ఒకరాత్రిలో సమాప్తమైనది. 'అక్కటికంబు లేనికలుషాత్ముఁ డొకానొకబోయవాఁడు' వేకువను వేఁటకు బయలుదేరుచున్నాఁడు. రాత్రి ముగియుసరికి 'పావన దేవత్వంబు వడసి వన్నియ కెక్కి' న వాఁడైనాఁడు. వేకువను బోయ 'ధనుశ్శాతాశుగవాగురాదిసాధనుఁ డగుచు' వేఁటకుఁ జనినాఁడు. 'అహస్కరుఁ డేపున నడిమింట మండు నెండలఁ గాయు' సరికి ఆతని 'కలుషహింసావ్యాపార' మగ్గలమైనది. మఱి 'రెండుగడియలకాల' మునకు మిన్నెల్ల నీలమేఘచ్ఛన్నము. 'అబ్జబాంధవుఁ డస్తమించు' సరికి వాన, వంగుడు, ఈదర, ఇవము. 'కొంతవడి కజ్జడి మెల్లన తగ్గె'. ఇక్కడి నుండియే కథయొక్క నిగ్గు.

మూఁడే పాత్రలు. బోయఁడు, కపోతము, కపోతి. బోయని మనఃపరిణామ ప్రదర్శనముపైనే ఈ కావ్యమునందలి కళ ఆధారపడి యున్నది. ఱాగుండెనైనఁ గరగింపఁజాలు పరిస్థితులు. 'దుర్గమారణ్యము' 'అదిగాక దుర్దినంబు'

‘వెండియుం జడివాన’ ‘పైపెచ్చుమాస’ ‘అన్నిటికిఁ దోడు ఆఁకలిబాధ’. ‘అక్కఱకు తెలుకుదోర’ యుల్లంబుకూడఁ దల్లడిల్లినది. అయినను

‘ఇచ్చనచ్చినపుల్గు వ్రచ్చి వెచ్చనిపచ్చి
పొలసు మెక్కెడుగీఁత తొలఁగు నెక్కొ’

అనియే ఆతనిచింతనము. ‘జీడిమామిడిపప్పు’ ‘కల్సారాలు’ ‘కూర్మిబిడ్డ’ ‘ప్రియురాలు’ వీని యన్నిటి కంటె ‘పచ్చి పొలసు’నే ఆతఁడు తొలుతఁ బేర్కొనినాఁడు. కాని యంతలో ఆతనిమనము క్రమపక్వమునకు రా నారంభించినది. ‘ఇన్ని కంతులు కోసితిని గాని నా కంతి యంత నొప్పిలేదు’ అను తత్త్వములోనికి వచ్చినాఁడు. తనదృష్టితో నితరులను గాంచు ఈ క్షుద్రగుణమును గూడ నాతఁడు త్వరలో విడనాడఁ గలిగినాఁడు. ‘పాపపుంద్రోవలఁ ద్రొక్కి మి మ్మెపుడుఁ ద్రుంచు దురాత్ముని నన్ను నిట్లు సంభావనచేసి మంతే’ అని పక్షితో నని ఇతరులదృష్టితోఁ దన్ను చూచుకొనుటతో నాతని హృదయపరివర్తనము పూర్తినొందినది. తనకుఁగాఁ బక్షి మంటఁ బడుట చూచి—

“లోకు లీకరణిం బ్రాణిలోకమునకు
మేలు గావించుచుంద్రు కాఁబోలు సతము
పుట్టువుం దొట్టి యుపకృతిపొంతఁ బోని
కట్టిఁడిని నేను నా కెట్టిగతులు గలవొ”

అనుటతో నాతఁడు ప్రాణములతోడ జన్మాంతరము నొంది నాఁడు. ఇఁక నాతని జన్మాంతరము సంగతి తడవనేల! బోయఁడు కథలోఁ దొలుత ప్రవేశించుచున్నాఁడు. తుదిని నిష్క్రమించుచున్నాఁడు.

కపోతము రెండవ పాత్ర. అర్ధాంగియెడ ఈతని అనురాగము అవధియెఱుఁగనిది. భారతదేశకావ్యములందు భర్తల కొఱకు విలపించిన భార్యలు పెక్కురుగలరు; భార్యలకొఱకు విలపించినభర్తలు మిక్కిలి తక్కువ. ప్రమద్వరకొఱకు రురునివలె నీకావ్యమునందలికపోతము కపోతికొఱకువిలపించు.

"కలిమి లేములలోన భాగంబుఁ గొనుచు
మంచిచెడ్డలలోనఁ బాల్పంచుకొనుచు
మెలఁగునర్ధాంగి దూరమై తొలఁగెనేని
మగని కాధార మెవ్వరో మగువ! చెపుమ"

మగువ మగని కాధార మనిన ఈ మగపిట్ట తనభార్యయందు దేవీస్వరూపమును గాంచుటలో ఆశ్చర్యము లేదు. అతిథి సేవలో కపోతమునకు కపోతి ఉపదేశకర్త్రి. వానకారున కట్టెలు లేకపోఁగా నిల్లు పడఁగొట్టించి యింటిదూలములు చీల్పించి వంటలు చేయించి సంతర్పణములు సాగించినమహా దాత కర్ణునివలె నీకపోతము గూఁటిచితుకులను బోయవాని చలిమంట కిచ్చినది. ఇట్లు వానిచలిమంటకు గూఁటిచితుకుల నిచ్చుటలో లెక్కయేమి? వానికడుపుమంటకుఁ దానే బలిపోయెనుగదా! అతిథిసేవకు భార్యవలన ఆదేశము నందిన

యీ ఆదర్శకభర్త తాను అగ్నియందు దుముకుటకును భార్య ఆదేశము నర్థించినాఁడు.

"నీ సహాయత లేక నాచేసినట్టి
గట్టికర్జ మొకండేనిఁ గానఁబడునె ?"

అని బ్రతికియున్నపుడు కపోతము కపోతినిగూర్చిఅన్న మాటలు.

కపోతి మొదటినుండి తుదిదాఁక భారతసతీత్వము గుబాళించుపాత్ర. మగఁడు తన్నుఁగూర్చి యనినవాక్యములు వాగురాబద్ధయై విని కపోతి పొందినసంతోషమునకు మితిలేదు.

"మగనినెమ్మదికి నిమ్మౌ్మైక్కనెక్కుటయకా
కులకాంత సతతంబుఁ గోరుచుండు
నింక వలసినదేమి నా కీభవంబు
సార్థకత చెందె దుర్గతిప్రాప్తి దప్పె"

ఉసురులు తొలఁగువేళ తలఁపని తలంపుగా మగనిదర్శనము దొరకినందులకు కపోతి ఆర్తజనబాంధవునకు జోహారొనర్చినది. కపోతికి భారతాంగనకువలె దాంపత్య మెడతెగనిది; ఉత్తరలోకము కలదు; వైరాగ్యభావము హెచ్చు; 'దుఃఖమన్ వాకిలి మూయుటకు ధైర్యకవాటము' కలదు. ఈ కపోతి స్త్రీహృదయము బాగుగాఁ బ్రదర్శించు వాక్యములు—

"మగఁడు నేఁడురాక మసలె నదేమొకో
దైవమా ! యటంచుఁ దల్లడిల్లి
యెటుకు నింతి యింట నెట్లేడ్చుచున్నదో
జాలి గొల్పు వీనిచరిత మకట !"

ఆడుదాని కష్టము ఆడుదానికిఁ దెలియును. తనపుత్రులను చంపిన అశ్వత్థామను పట్టితెచ్చి యెదుటనిలుప ద్రోణ కుటుంబిని 'పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్త' కాకుంట కాతని విడిపించి తన సుస్వభావము చూపిన ద్రౌపది ఈ సందర్భమున జ్ఞప్తికి వచ్చుచున్నది. భారతభూమి సహగమనములకు సారక్షేత్రము. ఇచట జనించినపక్షులకును సహగమన మాచారమని ఈకపోతి చూపినది.

ఈకపోతియు కపోతమును దాంపత్యమునుగూర్చి ఉత్కృష్టాదర్శము గలవారు.

"శబ్దార్థములభంగిఁ జంద్రచంద్రికల యు
ట్లన్యోన్యమైత్రి నెప్పారుచున్న
మన కాఁపురంబు" — అని కపోతము
"రమ్యకుసుమంబ వీవు సౌరభమ నేను
నిండునెల వీవు పండువెన్నెలను నేను
పదమ వీవు తదర్థసంపదను నేను" — అని కపోతి.

ఇట్టి 'వెలితియెఱుఁగని' పిట్టల దాంపత్యముననే 'కపోతదాంపత్యము' అను కవిసమయమేర్పడినది.

ఈ కథ ఆర్యవాఙ్మయమునకుఁ గీర్తిఁ దేఁగలకల్పన. పశువులను, పక్షులను పాత్రలనుగఁ జేకొని కథ నిర్వహించుట ఆర్యసాహిత్యమున చిరంతనసంప్రదాయము. క్రౌంచపక్షుల మూలమున వాల్మీకి కవి యయ్యెను. పక్షులకు ప్రత్యేకభాష కలదని కేకయ మహారాజు చరిత చాటుచున్నది. నలదమ

యాతులకు, ప్రభావతీప్రద్యుమ్నులకు సంధానము పక్షుల మూలముననే. ఇట్టి నిదర్శనము లనంతములు.

పంచమవేదమైన సంస్కృతభారతమునం దీకథ గలదు. తిక్కన తెనిఁగించినాఁడు. దానిని ప్రబంధశైలిని పెంచి శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారిట్లు క్రొత్త వెల యించినారు. చౌదరిగారు బహుకృతి లగుట ఘట్టుప్రభువు, పోతన్న, నన్నయ మొదలగు ఆంధ్రకవుల పోణిమిపోకడ లిందుఁ బొసఁగినవి. సీసపద్యమును వీరు ప్రబంధకవులవలె వర్ణనాంశమునకేకాక పురాణ కవులవలె కథానివేదనమునకుఁ గూడ వాడిరి. సందర్భము పొసఁగినపు డెల్ల ప్రపంచవిషయ ప్రస్తావముచేసి వీరు కావ్యమునకు ప్రయోజనమును కలిగించి నారు. కపోతము కర్షకజనమాన్యతను గూర్చి చెప్పినవాక్యము లిందులకు నిదర్శనము.

ఈ కబ్బము బాలురు బాలికలు సంకోచములేక చదువఁ దగినది. విద్యాధికారులు ఇందలి మేలెంచి విద్యార్థులకు దీని నందిచ్చి వారికి ఉన్నతాదర్శములు హత్తుట కవకాశము కల్గింతురుగాక!

మదరాసు
౧౮—౩—౫౩

ఆం ధ్ర శే ష గి రి రా వు
సారస్వతసమాజము

సమర్పణము

నిండీనిండని జవ్వనంపుసిరితో
నిర్భాగ్యతాపూర్ణ మై
పండీపండని కోర్కి తీవగమితోఁ
బాధస్తరంగాభ మై
యుండీయుండని మాయదారి బ్రతు క
య్యో ! యేల సాగించి నన్
మండీమండని మొండిఁ జేసితి వధ
ర్మం బూని ప్రాణేశ్వరీ !

తరుణీ ! నీయనురాగనౌకఁగాని చిం
తాఘోరవారాశి ని
స్తరణంబున్ ద్రుటిలో ముగించి పరితో
షప్రాజ్యసామ్రాజ్య సు
స్థిరపీఠంబు నలంకరింప మది నెం
తే నాసగొన్నట్టినన్
దురవస్థావశుఁ జేసి వీడఁ దగునే
దోషంబు వాటిల్లదే

పరిశీలించిన యుష్మదీయ మగు లో
పం బున్నదే యిందు దు
ర్భరచింతాహతబుద్ధి నౌట నిను దూ
ఱం జొచ్చితిం గాని యె
వ్వరికేనిన్ దురతిక్రమం బగు విధి
వ్యాపార మాపైఁ బురా
దురితం బూరకపోదు శోకహత మెం
దున్ లోక మోరాఘవా !

నీకు—సాధ్వీవతంస వౌ నీకు—నిర్భ
రాత్మగౌరవసంపూర్ణ వైన నీకు
నిర్మలప్రేమచిహ్నమై నివ్వటిల్ల
నంకిత మొనర్తు నీకృతి నందుకొమ్మ

నీ కిపు డే నర్పించిన
యీ కావ్యము సాధులోకహృదయంగమ మై
యాకల్పము నవికల్పత
నీకీర్తి రమావిలాసనిలయం బగుతన్

(అంగీరస — వసంతోదయము)

ఆత్మార్పణము

ఒక్కటికంబులేని కలు
షాత్ముఁ డొకానొకబోయవాఁడు పెం
పెక్కినకాననంబులకు
నేగి ఖగంబుల కుచ్చు లొడ్డి చేఁ
జిక్కినవానిఁ గొన్నిటి భు
జించుచుఁ గొన్నిటి విక్రయించుచున్
బెక్కుదినంబు లిట్లు గడ
పెన్ దనజీవిత మొక్కవల్లియన్

అతఁ డొకవేకువం గృ
ష్ణాతటకాంతారములకుఁ జనియెను మృగయా
కౌతూహల మడర ధను
శ్శాతాశుగవాగురాదిసాధనుఁ డగుచున్

కఱకుటుండల గుండె లురలించి జిగిమించు
కొక్కెర ల్కొన్నింటి నుక్కడంచె
మెఱుఁగోలలు గాత్రముల నుచ్చిపో నేసి
కొన్నిసాళ్వంబులఁ గూలఁద్రోసెఁ

జెల్లఁ బుట్టల రావిజిగురు గండెలఁ బన్ని
    కొన్నిగోర్వంకల మన్నిగొనియెఁ
గడఁగి యందందు నూకలఁ జల్లి వల లొడ్డి
    పావురాల్ గొన్నింటిఁ బట్టికొనియె
జంగుపిల్లులఁ గుందేళ్ల ముంగిసలఁ గు
ళింగములఁ బట్టెఁ గొన్నింటిఁ జెంగలించి
వేఱ వర్ణింపనేల యవ్వేళఁ బ్రళయ
కాలసంప్రాప్తి యయ్యె నగ్గహనమునకు

ఈ పరమకలుషహింసా
వ్యాపారం బంత కంత కగ్గల మగుటన్
గోపించె నన నహస్కరుఁ
డేపున నడిమింట మండునెండలఁ గాసెన్

అఖిలసత్త్వశరణ్య మా నయ్యరణ్య
మ ట్టుడికినట్టు లుడికెఁ జండాతపాగ్నిఁ
గడచె నొక రెండుగడియలకాల మిట్లు
పీచుపీచుమబ్బులు మింట లేచువఱకు

తగవరిసిరి కైవడి న
మ్మొగుళ్లు లోగిం బెరిఁగి గగనమున నెల్లెడలన్
నెగడుచుఁ జల్లనితెమ్మెర
నిగిడె నడఁగె నుమ్మదంబు నిమిసములోనన్

అంత సముద్రాంత మగుభంగిఁ గల్పాంత
తీవ్రవాయు వనంగ దిక్కదంబ
మల్లాడ గిరులు కంపిల్లఁ బెల్లుగ రేఁగి
పెనుగాలి సాగెఁ దద్భీకరార్భ
టికి నయ్యడవి నున్న సకలమృగంబులు
ఖగములు నెంతయుం గలఁగి చెదరెఁ
బెళపెళధ్వనుల మ్రాఁకులు గూలె జొంపము
ల్గొన బాఱె రోదసీకుహర మెల్ల
ధూళితో నిండె నిటు సముద్భూతవివిధ
జంతుసంతానమును భయాశ్రయము నగుచుఁ
గొంతకాలంబు విసరి విశ్రాంతిసెందెఁ
జండవాతంబు భూతముల్ సంతసింప

గాలి యడంగ మేఘము ల
ఖండగతిం జెలరేఁగి గర్జితా
భీలము లై తటిల్లత ల
భిన్నము లై తులకింపఁ బిడుగుల్
రాలుచు నుండ దిగ్గజక
రంబు లనం దగువారిధార లు
ద్వేలము లై యొసంగ నట
విం గురిసెన్ జడివాన జోరునన్

అది పల్ల మిది మిట్ట యను విభేదము లేక
యడవి వెల్లువనీట నడఁగిపోయెఁ
దొలుతఁ గూలినవృక్షముల నీడ్చికొనుచుఁ బ
ర్వెత్తె వాఁగులు గట్ల నొత్తికొనుచుఁ
జటులధారాపాతసంపీడితాంగంబు
లగుటఁ గొన్ని పులుంగు లంతరించెఁ
జిలువమన్నీలు కోవల వీడి గుమిగూడి
వేడుకమై జలక్రీడ లాడెఁ

గొండకోనలలోఁ దరుకోటరముల
నురునికుంజంబుల మృగంబు లొదిఁగియుండె
గడగడ వడంకఁ జలిగాలి కసరి విసరె
నబ్జబాంధవుఁ డింతలో నస్తమించె

దుర్గమారణ్య మదిగాక దుర్దినంబు
వెండియుం జడివాన పైపెచ్చ మాస
నల్లవో! యేమి సెప్పెద నాఁటిరేయి
కాటుఁ గ్రమ్మినచిమ్మచీఁకటుల పేర్మి

అత్తఱి నక్కఱకుటెఱుకుదొర వెఱపుగొలుపు నక్కా
నం గాంచి యుల్లంబు తల్లడిల్ల వదనంబు పల్లటిల్ల నెద్ది
యుం దోఁపక రాపడి నిల్చి

అక్కట ! యేమిసేయుదు మ
హాగహనం బిది కాఱుఁజీఁకటుల్
నెక్కొనె శీతవాతములు
నిండె శరీరము గొంకువోయె నీ
దిక్కిది యంచెఱుంగఁగల
తెన్నుఁ గనంబడదయ్యె వర్షముల్
నిక్కుచునుండె వెల్లువలు
నెట్టుకొనెం దుది కెద్ది మూడునో

ఇదియ జగమందు నాకుం
దుదినిముస మ్మనుచు మదికిఁ దోఁచెడిఁ గా దే
నెదిరించునె యింతటియా
పదలు ననుం జుట్టుముట్టి బంధురభంగిన్

ఇచ్చవచ్చినపుల్లు వ్రచ్చి వెచ్చనిపచ్చి
పొలసు మెక్కుడుగీఁత తొలఁగు నొక్కొ
జిడ్డుఁదేనెల నూరు జీడిమామిడిపప్పు
నారగించు నదృష్ట మాఱు నొక్కొ
చవు లూరఁజేయు కల్సారాలఁ దెగఁద్రావి
మత్తిల్లు భోగంబు మడఁగు నొక్కొ
నెక్కొన్న కూర్మి నానిసువుపజ్జకుఁ జేరి
ముద్దాడుభాగ్యంబు ముగియు నొక్కొ

బంగరుంబొమ్మఁబోనినాసింగిఁ గూడి
యెడఁద చివురింప సుగములకడలిఁ దోఁగు
నుత్తమోత్తమకాల మింకుండ దొక్కొ
నేఁటితో నాకు నూతేండ్లు నిండు నొక్కొ

బోయం డార్తుఁడు రక్షణీయుఁడని సం
 పూర్ణానురాగంబుమై
నాయీయాపదఁ బాపుపుణ్యుఁ డెవఁడు
 న్నాఁ డిప్డు డిచ్చోట నేఁ
జేయంగల్గినకార్య మెయ్యది యిఁకన్
 జీవించు టెలాగు నా
యాయుర్దాయము నాహరించుటకు నీ
 వాసించితే దుర్విధీ !

నాకనుదోయిముందు మర
 ణంబును గాంచిరి పెక్కు రే నసం
ఖ్యాకవిహంగరాజములఁ
 గాటియపెట్టితిఁ జేతులార నే
శోకము నప్డులే; దిపుడు
 చొప్పడు నాదగుచా వటన్న ని
య్యాకులపాట దేటి కది
 రా! బ్రతు కెంతయు రుచ్య మౌఁ గదా

వని కేగి తినుటకై వలయునంజుళ్ళను
బడసి యెప్పటియట్ల ప్రాహ్ణమునకు
వచ్చెద నేనంచు నచ్చి నాదగురాక
కెదురుసూచుచు నాకుటీంటిముందు
నిలిచి యెంతకు రామి నిస్పృహ చెంది న
న్నే పాము కఱచెనో యే మెకంబు
విఱిచెనో యంచు భావించి నేఁ డెన్ని భం
గుల నేడ్చుచున్నదో కోమలాంగి

పేర్మి నల్లారుముద్దుగాఁ బెంచుచున్న
పిల్ల లిపు డెంతగా దురపిల్లుచుండ్రో
యెవరిగతి వారిదే యటం చెఱుకగల్గు
పెద్ద లాడెడిపల్కు నిబద్ది యయ్యె

కట్ట! దయ వీడి యీపాడుపొట్టకొఱకు
నింతవఱ కెన్నిపుల్గుల నేసి చంపి
జంట్లతెన్నిటి నేడ్పించి యుంటి నెకొ
కడకుఁ గుడువంగ వలదె తత్కలుషఫలము

అని పెక్కు లగు తెఱంగుల
వనరుచుఁ దా నుండఁ గొంతవడి కజ్జడి మె
ల్లన తగ్గె జలదంబుల
పెను పఱె గాఢాంధకార భీతియు నడఁగెన్

అంత నజ్జడిపోకకుం గిరాతుఁ డొకింత సంతసించియు
వ్రేఁకనియీఁదరతాఁకునకు లొంగి యంగము లెల్ల
వడంక నింకనేమిసేయుదు నని పనవి నలుదెసలకుం
జూడ్కులు నిగిడించి చేరువమిట్టనేల నింగి ముట్టి
దట్టంపుగుబురులం గ్రిక్కిఱిసి పక్కిమొత్తంబుల కెల్ల
నిక్కమై యలరునొక్కమఱ్ఱిమ్రాఁకుం గని దాని
చాటున దెల్లవార్ప నెంచి తాఁ బట్టినపిట్టలపిండమున
న్గునియువలం దులకించుగనయంబును బిల్లగుబ్బలి
యన నుబ్బి యబ్బురంబుగొల్పు దాపటిమ్రాఁకునం
గీలించి మెల్ల మెల్లన వెలువఁగడవ నడిచి యత్తరువుం
దరిసి తన్మూలంబునం గలకటికిఱాబండపైఁ దనమేను
వైచి యేచినభయంబున

దిక్కుమాలినబోయ దీనతం బాపరే
        కాననదేవతాగణములార!
నిండారుకూర్మి మన్నించి రక్షింపరే
        చటులకాంతారవృక్షంబులార!
పగవాఁడ నని తలంపక కూర్మిఁ జూపరే
        సాధువిహంగరాజంబులార!
యాపన్నుఁడను గాన లోపముల్ మఱవరే
        భల్లాదిమృగకదంబంబులార!

సీతు విదిలించుచుండె హెచ్చెను బుభుక్ష
యసువు లేనింట మూఁడునా ల్గరిగెఁ దొఱఁగి
దుర్భరపుమృత్యుముఖమునఁ దూఁటియుంటి
నెట్లు రక్షింతురో మీర లిపుడు నన్ను
అని పులుఁగుదిండి యెలుఁగురాల్పడ వేఁడి వేఁడి
కన్నీరు మున్నీరుగా వగలసెగలం బొగులుచుఁ బరుష
పాషాణపర్యంకమున నొత్తగిల్లి యుండె — నత్తఱిఁ
దడవులంబట్టి యమ్మఱ్ఱితొఱ్ఱఁ గాలంబు పుచ్చు
పావురం బొండు వఱువాత నెరకోఱ కరిగినతనయిల్లా
లెంతకుం గూఁడు సేరమి నరసి వెఱతఱచునఁ బరిపరి
విధంబులఁ బోరింబోరి దురపిల్లుచుఁ బల్లంబులకు డిగు
వెల్లువనీటిజాళుల నుప్పతిల్లు "జలజల" మను చప్ప
ళ్లతో మేళగించి మ్రోళులు చిగుర్ప దుర్భరవియోగ
గీతంబులఁ బాడుచు నిట్లు విలపించె
వేకువ లేచి నా కెఱఁగి

వేడుకమై హృదయేశ! యిడ్డ నా
యాఁకటిచిచ్చు నార్పుకొన న
య్యాయితావులకున్ గమించి నీ
శ్రీకరపాదపంకరుహ
సేవకు వత్తునటంచు నేగి నీ
వేకడ నుంటివో తరుణి!
యింతకుఁ గన్పడవైతి వక్కటా!

అర్ధాంగి! నాహృదయం బెఱుంగఁ దలంచి
సురిఁగి యుంటివె వనాంతరమునందు
వనిత! నిన్నెడసి యుండిననిమేషంబు నా
కొకయుగంబుగఁ దోఁచుచుండుఁ గాదె
కలికి! నిన్నీ రేయి గాటంపుటడవి నే
పొదరింటఁ గల వని వెదక నేర్తుఁ
దరుణి! నా యీయవస్థ నెకింత గన్న నీ
హృదయంబు చిదురత్తై చెదర కున్నె

గరిత! రాచిల్క లేనిపంజరముకరణి
నుండె మనగూఁడు నీవు లేకున్కి నిపుడు
తెఱవ! నీతోడు లేని నాదేహయాత్ర
జగతి నెక్కనిమేషంబు సాగఁగలదె

కడ లేనిసీతు వెంతయు
వడఁకింపఁ దొడంగె వేగ వచ్చి నను నీ
పొదువారుగబులఁ గప్పుము
పడఁతీ! నాచింత లెల్లఁ బాయును దాన౯

కలదే ప్రాణము నీశరీరమున నో
కాంతాలలామంబ! యే
వలలోనం బడి యుంటివో! కొదమసా
ళ్వం బెద్దుటం జిక్కితో

చెలి ! ఝంఝాహతికిఁ గఱుల్ విఱుగుటఁ
జీవంబులం బాసితో
ప్రళయాకారపయోదముక్తకరకా
పాతంబునం గూలితో

యువతిరో ! నీవు జీవించి యుంటి వేని
యేల రాకుందు వింటికి నింతదాఁక
లేవు గాఁబోలు జగతిలో నీవు బ్రతికి
రావు గాఁబోలు నిఁకఁ గోటరంపు దెసకు

ఆలుమగలఁ జేర్చి యాడించి వెండియుఁ
జీలఁ దీయుచుండెఁ గాలపురుషుఁ
డబల ! వీనిడెంద మది యేగతి న్నిల్పెఁ
గనికరంబుపొంతఁ గఱకుఁదనము

సకలదుఃఖరోగసంపీడితున కింతి
యౌషధం బటన్న నబ్బురంబె
యువిద ! నిన్నుఁ గూడి యున్నంతవఱకు నే
యాపదల నెఱుంగఁ డయ్యె నితఁడు

శబ్దార్థములభంగిఁ జంద్రచంద్రికల య
ట్లన్యోన్యమైత్రి నొప్పారుచున్న
మనకాఁపురంబుఁ గన్గొన మాలవిధి కెంత
కన్నుగుట్టెనొ జగత్కంటకునకు

నడవిమేఁతల మేసి పడియనీళులఁ ద్రావి
పరులసొమ్మున కాసపడక యొరుల
కొకకీడుఁజేఁతయు నొనరింపక మెలంగు.
మనజీవితము దైవమున కదెంత

భారమయ్యెను పాపంబు పండె నిట్లు
విధివిధానంబు నెదిరించువిధము గలదె
కటకటా! నేఁటి కెట్టిసంకటము వచ్చె
నెట్లు దీని భరింతు ది క్కెవ్వ రబల!

అఱలేని కూర్మి పేర్మిం
బూర పొచ్చెము లేనిడెందముం జూపి ననుం
గరము నలరించితి గదా
గరితా! ని న్నెట్లు మఱవఁ గలవాఁడ నిఁకన్

నీమందస్మిత సుందరాస్యతలమున్
నీ నిగ్గులన్ జగ్గులన్
నీమైమవ్వము నీకనుంగవపసన్
నీ నెన్నడల్ సొంపులన్
నీమర్యాదల నీమృదూక్తులను నీ
నెయ్యంబు నీతియ్యమున్
భామా! నే నెటు విస్మరింతుఁ జెపుమా!
ప్రాణంబుతో నుండఁగన్

సకియా ! మాపటివేళ ని న్గలసి కృ
ష్ణావీచికాశీకర
ప్రక రాసేచిత నవ్యదివ్యసికతా
భాగంబునన్ జేరి వా
తకుమారంబులు గంధబంధురము లా
త్మప్రీతిఁ గావింప వే
డుకమై గొండిలిసల్పు నే సయిచు లె
ట్టూ నీవియోగవ్యథన్

అతివ ! నీ విచ్చుమేఁతల నారగించి
నీమృదులపాణిపల్ల వానీతపూత
సలిలముం గ్రోలి సంతోషజలధిఁ దేలు
భాగ్య మున్నదె నీమనఃపతికి నిఁకను

కలిమిలేములలోన భాగంబు గొనుచు
మంచిచెడ్డలలోనఁ బా ల్పంచుకొనుచు
మెలఁగునరాంగి దూరమై తొలఁగె నేని
మగని కాధార మెవ్వ రోమగువ ! చెపుమ

ఓవనిత ! సకలసౌఖ్య
శ్రీవిరహిత మైన తుచ్ఛజీవిత మిఁక నే
లా వెల్లువలోఁ బడి నా
జీవంబుల విడుతు నెల్లచింతలఁ గడతున్

ఇట్లు పెద్ద వగచుమగపావురంబువిలాపంబు
లబ్బోయవలఁ జిక్కుకుములుచున్నకపోతి. విని

ధన్య నైతిని జగన్మాన్య నైతిని మహా
పుణ్య నైతిని సతీగణ్య నైతి
నాథుఁ డస్మద్వర్తనంబు నెంతయు మెచ్చి
ప్రకటించె నిర్మల ప్రణయగరిమ
నాయీమెడాటంబునకుఁ బారింబారిఁ గుంది
జోరున వేఁడికన్నీరు రాల్చె
మగనినెమ్మదికి నిమ్మాడ్కి నెక్కుటయ కా
కులకాంత సతతంబుఁ గోరుచుండు
నింక వలసిన దేమి నా కీభవంబు
సార్థకతచెందె దుర్గతిప్రాప్తి దప్పెఁ
బాపము లడంగె నోములపంట పండె
ననుచు మదిఁ బొంగి మగని కిట్లనఁ దొడంగె
ఏల దురంతచింత నిటు
లేడ్చెద వో హృదయేశ! నేఁడు దు
ష్కాలము దాపరింపఁ దొలు
కర్మము న న్నొకబోయవాగురకా
గూలఁబడంగ నేసె నిటఁ
గుందుచు నుంటి భవత్పదాబ్జముల్
వాలినభక్తిఁ గొల్చువిభ
వం బఖిలంబును గోలుపోయితిన్

ఒచ్చెంబు నెఱుంగక మన
మిచ్చో దంపతుల మై రహించితి మిన్నా
ళ్లచ్చెరు వగు సంసృతిఁ గన
విచ్చుచునున్నార మిప్డు విధియోగమునన్

ఱాగుండెదానఁ గానన్
వాగురలోఁ జిక్కి గాలివాన కలసి నీ
యోగంబు నెఱసియు నను
త్యాగం బొనరింపనైతి ననురాగనిధీ!

ఉసుఱులు దొలంగ సిద్ధమై యున్నవేళఁ
దలఁపనితలంపుగా భవద్దర్శనంబు
నాకుఁ గల్గించినట్టి ప్రేమైకమూర్తి
కార్తజనబాంధవునకు జోహా రొనర్తు

ఎడతెగక మనదాంపత్య మింతవఱకు
నెన్నిపుట్టువులం దరియించెనొక్కొ
జీవితేశ్వర! యిది యవిచ్ఛిన్నమగుచు
నెల్లకాలంబు నిట్లు భాసిల్లుఁ గాత!

నీకొఱకు నిరీక్షించుచు
నాకమ్మున నీదుచింతనము సేయుచు నె
ట్లో కాలము గడపెద నిట
నాకొఱకో నాథ! మనమునం గుందకుమా

నీకనులుగాఱ్చు వెచ్చనినీటిసోన
కాల్చుచున్నది మన్మనఃకందరంబు
నేమి సేయుదు శోకంబు నెడసి మధుర
వాగమృతవృష్టి ననుఁ దన్పవా మనోజ్ఞ!
ఆఁడుపులుం గి ట్లనునెడఁ
గూఁడు న్విడనాడి వెలఁగుఁ గొందలము నెదన్
జో డై కలంపఁ దలిరుం
బోఁడికడకుఁ బోతుపిట్ట బోరన వచ్చెన్
వచ్చి యురులం దవిలి యున్నయన్నుం జూచి
హా! రమణీ! పారావత
హారమణీ! నన్ను విడిచి యమరీప్రియమం
దారోద్యానవనీ సం
చారంబును గోరి వెడలఁ జనునే నీకున్
కటకటా! నేఁటి కెట్టి దుర్ఘటన వొడమె
వనిత! యీకాలపాశంబువలన నిపుడు
నిన్ను విడిపించువెరవు గన్పింపదయ్యె
నేఁటితోఁ దీఱునే పొత్తు నీకు నాకు
వీసంబును లాఁతులయెడ
దోసంబుఁ దలంపనట్టితోయలి వకటా!
నీసాధుచరిత కిది ఫల
మా సుదతీ! దైవ మెంత కైనం దగదే

ఒకపరి నిన్ను నన్ మృగయుఁ
        డొడ్డినవాగురలోనఁ గూలఁద్రో
యక నిను నెంటిగా వలకు
        నప్పనచేసి దయావిహీనతం
బకపక నవ్వుచున్ మనవి
        పత్తులఁ జూచుచు గేలిసేయున
ట్టి కలుషదైవ మెంతవిక
        టీకృతశీల మహో! తలంపఁగన్

వలలన్న జిగురులన్నన్
దెలివిమెయిం దిరుగుచుందు తెలివా! యిపు డెం
దుల కేగె నీవివేకము
కలయ న్నీకనుల మబ్బు గ్రమ్మెనె చెపుమా

గాటపుంగానఁ బయనించు బాటసారి
యాతపార్తిఁ దరుచ్ఛాయ నాశ్రయించె
వానసోఁగుడు నొకలోయలోనఁ దూఱెఁ
దుదకు [illegible]తమ యడంచె బ్రదుకు నెట్లు

ఈమహాజలరాశిలో మునింగిన వేళఁ
        దెప్ప వై హర్షాబ్ధిఁ దేల్చితి గద
యీగాఢతిమిరంబు మూఁగి ముట్టిన వేళ
        దీపంబ వై తెన్ను సూపితి గద

యీదారి కర్దమం బెనసి యుండినవేళఁ
గోల వై నడిపింపఁ జాలితి గద
యీమహోన్నతశైల మెదురువచ్చినవేళ
గగనయానంబ వై కాచితి గద
నీసహాయత లేక నాచేసినట్టి
కట్టకర్జ మొకం డేనిఁ గానఁబడునె
యఖిలమునకు నాధారంబ వైతి వీవు
వెలఁది ! నిన్బాసి యెట్లు జీవింప నేర్తు

అని చింతించుమగనిం గని కపోతి

హృదయేశ ! నిఖిలార్థవిదులు నాఁ దగుమీర
లీరీతి వగగొన్న నేమిఫలము
దైవనియోగంబు దలఁగ బ్రహ్మేంద్రాదు
లగువేల్పులకు నైన నయితి యగునె
కలకరిదైవంబు తెలచిన దుఃఖమన్
వాకిలి ధైర్యకవాట మొత్తి
మూయంగవలెఁగదా ! బుధులు శోకహతంబు
లోకం బటంచుఁ బల్కుదురు వినవె
యిల మెలంగుశరీరధారులకు నెల్ల
జననమరణంబు లన్న నైసర్గికములు
కసిమసంగినమిత్తిగం డెసఁగ నడఁచి
యెల్లకాలంబు నొకమేన నెవ్వ రుంద్రు

జీవులను సృష్టిగావించుశిల్పి యెవఁడో
ప్రాణులను గూర్మిఁ గాపాడుభర్త యెవఁడో
వాఁడ వెండియుఁ గూల్చు విశ్వంబు నెల్ల
నతని కిది నిత్యలీలావిహారసరణి

ఈలతయు నీకుజంబును
మేలుగఁ గొన్నాళ్లు కలసి మెలసి మరలఁ బె
న్గాలికి విడివడుచుండుఁ గ
దా! లోకం బెల్ల నివ్విధమునన సాగున్

ఆపదలు కల్గువేళఁ గట్టా! యటంద్రు
సుఖము లొనగూడువేళ మెచ్చుకొనుచుంద్రు
కాని యెవరేనిఁ గష్టసుఖాలపట్లఁ
గడఁగి స్వాతంత్ర్యముం జూపఁ గలరె చెపుమ

కావున నీవు నాకొఱ కిఁ
క న్విలపించుట నిష్ఫలంబ నా
జీవములం దపేక్ష విడి
చిత్తమునం దగుశాంతిఁ బూని నీ
జీవితశేషమున్ విబుధ
శేఖరు లెంతయు మెచ్చ ధర్మసం
సేవనబుద్ధిమైఁ గడవఁ
జేయుము కోయుము మోహబంధమున్

ఆస నడంపు మోర్మిఁగొను
    మార్యపథంబును ద్రొక్కి నిక్కపుం
బాసలువల్కి శాత్రవుల
    పై నయినం బెరిమంబ నిల్పు సం
త్రాసము గొన్నదీనుల స
    దా కరుణింపు మసంబుఁ బెంపు మే
దోసము నాచరింపక బు
    ధుల్ నుతి గాంచుము జీవితేశ్వరా!

శరణ మటన్న వాఁడు నిజ
    శాత్రవుఁ డైనను వాని నొంతయుం
గరుణ దలిర్పఁ బ్రోచుటయ
    కర్జము నుత్తమధర్మ మంచు స
త్పురుషులు వల్కుచుందు రిది
    బుద్ధిఁ దలంచి కిరాతు పీని నా
దరమునఁ జూడవయ్యా! చలి
    తాఁకున కెంతయుఁ దల్లడిల్లెడిన్

మనయండఁ జేరినవిప
న్నునకుం దోడ్పడెడినోము నోఁచనికతనన్
దన కిట్టు లయ్యె నీ వై
న నీతనికి సాయపడు మనాథుం డగుటన్

మగఁడు నేఁడు రాక మసలె నదే మొకో
దైవమా ! యటంచుఁ దల్లడిల్లి
మొఱుకునింతి యింట నె ట్లేడ్చుచున్నదో
జాలిగొల్పు వీనిచరిత మకట !

విను మిల్లు త్రొక్కుకొని వ
చ్చినయతిథికి శక్తి కొలఁదిఁ జేయం దగు మే
లనఘా ! నిరాశతోడం
జను టొప్ప దతండు ధర్మసార మిది గదా !

అతిథుల నభ్యాగతులన్
గుతుకంబునఁ బూజసేయుగుణ మీకర్మ
క్షితిఁ బుట్టినట్టివారికి
మతి నూహింప గ నవీనమా హృదయేశా !

ఆపత్సాగరవీచికాహతులచే
నల్లాడి యల్లాడి ప్రా
ణాపాయంబునకున్ దలంకి శరణం
బం చేడ్చెడిన్ వీఁ డయో
లోపంబుల్ గణియింప కీతనిఁ గృపా
లోకంబులం జూచి నీ
వాపద్బాంధవుఁ డన్నకీర్తిఁ గొనవ
య్యా ! ఖేచరగ్రామణీ !

భేదబుద్ధి విడిచి విశ్వ మీశ్వరకళా
దర్పణం బటంచుఁ దలఁచి భగవ
దర్పణంబు గాఁగ నఖిలధర్మంబుల
సలుప కున్న ముక్తి కలదె చెపుమ

దీనుల మొఱ లాలింపని
వానిబలంబును ధనంబు వంశంబును వి
జ్ఞానంబు జీవితంబు ద
యానిధి ! వ్యర్థంబు లగుఁ గదా పరికింపన్

తన మానముఁ దనప్రాణముఁ
దనవిత్తముఁ దనబలంబుఁ దనసర్వస్వం
బును విశ్వశ్రేయస
మున కర్పనసేయువాఁడె ముక్తుఁడు సుమతీ !

లోకంబ నేను నేనే
లోకంబ నటంచు నాత్మలో నెంచినను
శోకునకు నింద నందున్
జేకూరు నఖండహర్ష చిరసౌఖ్యంబుల్

సమదృష్టి లేమి సంకుచి
తము లగుభావంబులకు నిదానంబు గదా
సుమహితచరిత్ర ! విను సం
ఘమున కధఃపతనపీడ కల్గును దానన్

పరమేశ్వరగురుతేజః
పరిపూరిత మై వెలుంగుప్రకృతిని వికృతిం
బొరయనిచిత్తంబున నీ
శ్వరతుల్య మటంచుఁ గొల్వవలయు మహాత్మా!

ఇట్లు ధర్మోపన్యాసము నొసంగిన
విని మగపుల్గు విశ్రుతవి
వేకముఁ గాంచి కపోతి మెచ్చె నె
మ్మనమున ధర్మతత్త్వసువి
మర్శనముం బొనరించి కామినీ
జనధనపుత్రబంధుభట
సౌఖ్యము లెంతయుఁ జంచలంబు లం
చు నెఱిఁగి సంసృతిం దెగడి
శోకభయంబులఁ బాసి వెండియున్

జీవుఁ డొడలిం దొలంగెడి
చో వెంటం దోడువచ్చుచుట్టంబు మదిన్
భావింప ధర్మువ కదా
నీవాఁడ నటం చెవండు నెయ్యము సూపుఁ

అని విచారించి సంచలించునంగంబులం గుందుకిరాతు దెసఁ బ్రసాదభాసురం బగునపాంగావలోకనంబుం బఱపి మృదుమధురకంఠస్వరంబున మానుషభాషణంబు లొలయ వాని కిట్లనియె

అయ్యా ! తొల్లిటిపున్నెపుంబలిమి
నీ కాతిథ్యమున్ సల్పి నా
నెయ్యంబున్ బ్రకటించుభాగ్య మొదవెన్
నేఁ డీగతి; న్నీ వీఁకన్
డయ్యంగాఁ బనిలేదు నీదగు
నభీష్టం బెద్దియో చెప్పితే
నియ్యల్పుం డనువైనసాయమును దా
నింపారఁ గావించెడిన్

మానవునకుఁ బులుఁ గేచం
దానన్ దోడ్పడు నటంచుఁ దర్కింపకుమీ
మానవ మృగ ఖగ నగ మయ
మైనజగం బెల్ల నీశ్వరాంశంబ కదా !

ఈశ్వరునిశక్తి నాయందు నింతో యంతో
కలదుసుమ్మ ట్లగుట నిట్లు వలుకు టొదవె
వెండియున్ భారతోర్విలో వెలయుశిలయు
నతిథిపూజాపరాయణం బగుట వినవె

జాతి మత కుల గుణాదుల
నీతఱి నరయం బ నేమి యెవ్వని కైనన్
జేత నగుమేలు సల్పుట
పాతకహరణంబు చువ్వె పరికింపంగన్

నావుడు నక్కరాతుఁడు మ
నంబున నెంతయు సంతసించి యో
హో! వెఱఁ గయ్యెడిన్ ఖగకు
లోత్తమ ! నీనుడి విన్నఁ; బాపపుం
ద్రోవలఁ ద్రొక్కి మి మ్మొపుడుఁ
ద్రుంచుదురాత్ముని నన్ను నిట్లు సం
భావనచేసి మంతె ! తగు
భంగి నినుం గొనియాడ నేర్తు నే

7/372

జడివానం దడిసితిఁ జలి
గడగడ వడఁకించుచుండెఁ గాయ మ్మకటా !
ముడుచుకొనిపోయె నియ్యది
విడివడున ట్లాచరింపవే! వెర వున్నన్

నీ వీసాయ మొనర్చిన
జీవించెద నిప్పు; డట్లు సిద్ధింపనిచోఁ
బావనగుణాఢ్య ! నాకుం
జావది తప్పక ఘటిల్లు క్షణకాలమునన్

అని ప్రార్థించుటయు నక్కపోతరాజంబు వానికిఁ దగు ధైర్యంబు చెప్పి "యిదె వచ్చెద నుండు మన్నా!"యని

చట్టుప లట్టె విప్పి రభ
సంబు భృశం బొనరించి చెట్టులన్

గుట్టల దాఁటి తుట్టతుద
    కున్ నది కవ్వలిచక్కి నున్నపెన్
పట్టణ మొండు సేరి వెలి
    పట్టున గిట్టినచెట్టు మింటికిం
దొట్టి వెలుంగుచుండఁ గని
    తోడన వాలెఁ దదంతికంబునన్

వాలినవేడుక నచటన్
వ్రాలి తుది న్మొండునింధనంబును నాసన్
గీలించి యార్తరతిఁ
లాలస నేతెంచెఁ దనకులాయమ్మునకున్

ఎండుంజిదుగుల నీటన్
నిండినవనసీమఁ బడయ నేరక వెర వో
క్కొండును దోఁపమి భగవం
తుండా! యిపు డేమి సేయుదు నటంచు మదిన్

కొంతతడవు వితర్కించి తుట్టతుద కోహో! పొర
పడితి — నెట్టయెదుట నున్నగూఁటి న్మఱచి యెండుఁ
బుల్లలకు నల్లాడునా వెఱ్ఱి నేమనవచ్చు — నార్త
రక్షణంబునకంటె నిక్కలాయంబు నా కెక్కడే —
వలయునే నిట్టిగూఁడులఁ బెక్కింటి నొక్కదినంబునన
నిర్మింప నేర్తు నని తలంచి నీడముం దొట్టినుండి

క్రిందికినెట్టి యందు మెత్తగా నమర్చినచెత్తం దాఁ
దెచ్చినకొఱవి నిడి యూఁది మంటచేసి దానిం గులా
యేంధనములఁ గడుంగడు నడరించి కిరాతుఁ గాంచి

అన్నా ! దురంతశీతా
పన్నుఁడ వై నీవు వగవఁ బని లేదిదె మం
ట న్నిగిడించితి లె మ్మిఁకఁ
గ్రన్నన చలిఁ బాపుకొమ్ము గడగడ లడఁగన్

అనిన విని పుల్గుపల్కులు
తనడెందంబునకు నవసుధాధారాపా
తనిభంబు లగుచు బోయం
డనూనహర్షమున మున్గి యల్లన లేచెన్

అహాహా రవంబు లిహిహీ
యుహుహూ నాదములు సెలఁగ నెడ లున్నతి నం
ద హుతాశనకీలలఁ బా
దహస్తములఁ గాఁచికొనె నతం డుత్సుకుఁడై

వెచ్చపడె నొడలు సీతువు
విచ్చె సమస్తాంగకములు విడివడె మోదం
బెచ్చెఁ గిరాతున కత్తటి
నచ్చపుడెందమునఁ బుల్గు నాతఁడు మెచ్చెన్

పావుర మపు డిట్లనె న
య్యా! పొగడం దగినవాఁడనా నే నస్మత్
ప్రావీణ్య మెంత సెపుమా
నావిధి నేఁ జేయకున్న నవ్వరె లోకుల్

ఓయన్న! చలి యడంగెనె
నీయంగము స్వాస్థ్యముం గనియెనే హర్ష
శ్రీయుతుఁడ వైతె నా కిఁక
నేయానతి నిత్తు వేగ నెఱిఁగింపఁగదే

అనుటయుం గిరాతుఁడు వినయావనతమస్తకుఁడై

ఏగతి నీఋణభారం
బీఁగెదనో సదుపకార మిట్లు సలిపి నా
యీగండముఁ దప్పించితి
నీగొప్పతనంబు నెన్న నేరఁ బతత్రీ!

ఈచిదుగు లెట్లు వడసితి
వీచి చ్చటు లబ్ధమయ్యె నిందులకై నీ
వేచిక్కులఁ జిక్కితివో
నీచాత్మకు నివ్విధిన్ గణింతువె నన్నున్

జ్ఞానము నుపకారేచ్ఛయు
మానవగణమంద కాదు మఱియును ఖగసం
తానమునందుం గల వని
నే నెఱిఁగితి నేఁడు భవదనింద్యచరిత్రన్

కొంగరవోయిన నా స
ర్వాంగంబులు తిన్నపడియె నలజడి యడఁగెన్
భంగంబు నందె సీతు విఁ
కం గోరికి నా కొకండు గలదు ఖగంబా!

నీకొలఁది యే నెఱింగియు
నాకక్కుఱితిం దలంచి నయభూషణ! ని
న్నీకోర్కె కోరఁ దొడఁగితి
నేకరణిన్ దీనిఁ దీర్చి కృపఁ జూపెదవో

అనిన నక్కపోత మబ్బోయ కిట్లను
నేల సంశయింప నెఱుకుమిన్న!
యెద్ది నీయభీష్ట మెఱిఁగింపు మద్దానిఁ
దీర్తు నిపుడ పొసఁగు తెరువ యున్న

అనుటయు నతండు పారావతంబునకు

వందన మాచరించి శ్రిత
వత్సల! యేమని విన్నవింతు మ
త్తుందముసం దమొందగతి
తోఁ జెలరేఁగె క్షుధానలంబు దీ
నిం దగురీతి నార్పి కరు
ణింపుము పెంపుము నీయశంబు నే
మందును మేర కన్పడద
యాసకు నెన్నివిధాలఁ జూచినన్

రవి నభోమధ్యసీమకు రాకమున్న
వేఁట నుడిగి తొల్లిటియట్ల వెడలఁ దలఁచి
కుడువకయ వచ్చితిం జల్దికూటి నైనఁ
గడకు నాకోర్కి తీవ లిక్కరణిఁ దెగియె

"తా నొకరీతిం దలఁచిన
మానక దైవంబు వేఱుమార్గము ద్రొక్కున్
దీని నెఱుంగుఁ" డటంచు సు
ధీనిధు లనుపల్కు గుణనిధీ! వృథ యగునే

ఆదరమేదురబుద్ధిన్
నాదీపము వెలుఁగఁజేసినాఁడ విపుడు నీ
వో దీనావన! దీనిం
బ్రోదిమెయినర్పఁగదె యాఱిపోవక యుండన్

అనవుడు నద్దీనుని మొఱ
విని గుండె గుభాలు మనఁగ విహగము ధైర్యం
బును గోల్పడి గద్గద ని
స్వనమున నీరీతిఁ బల్కె శబరునితోడన్

మాకూడును మాగుడ్డయు
మాకలిమియు మాకొలంబు మఱియాదలయో
నీ కెఱుక లేక యున్నవె
యీకోరికి నెట్లు తీర్తు నిత్తఱి నతిథీ!

ఏయెడఁ జిక్కినమేఁతల
నాయెడఁ గబళించి యచటనచ్చట మడుఁగుం
దోయములఁ ద్రావి గూఁటికి
హాయిగ నేతెంచుఁ గద విహంగము లెపుడున్

ఏపూఁటకూటివిషయం
బాపూఁటన తలఁచుఁ గాని "యవ్వలిపూఁటన్
లోపంబు లేక గడపుట
యే పగిది" నటంచుఁ బుల్గు లెంచునె చెపుమా

ఏవేళ యెట్టిదో యని
భావంబున నొంచి గూఁటఁ బెట్టెఁడెరన్ జే
కావలి యుంతుమె మే; మ
హా! వినవో పక్షిజాతి బండారంబున్

తాఁ దిన "దేహి" యటం చను
వేదకు వడ్డింప నతిథిబృందమునం ద
త్యాదరము నూప నెల్లర
కాదరువై వెలయు నితఁడు హాలికుఁ డొక్కఁ

ఎండకు వానకు జంకక
పండించినధాన్య మెల్లఁ బాఁతఱలందున్
నిండించి తినుచుఁ బెట్టుచు
నుండెడికర్షకుఁడె ధన్యుఁ డూహింపంగన్

అయ్యాయిప్రాఁకులకుం జని
తియ్యనిపండులను ద్రుంచి తెచ్చుట కకటా !
యియ్యది జడికారు కదా
యెయ్యది కర్తవ్య మిప్పు డెఱిఁగింపవయా

ఏదారిఁ ద్రొక్కి యైనన్
నీవుబుభుక్షానివృత్తి నెఱపనిచో నన్
గా దంచు నిందసేయ రొ
కో ధర్మాధర్మవిదు లకుంఠితరీతిన్

కలరవరాజ మిట్టులు మొ
గంబున దైన్యము తోఁప నాఁకటన్
మలమల మాఁడుచున్నకసు
మాలపుబోయకు విన్నవించి తాఁ
దలఁపున నిర్వ్యధిం దలఁచె
దైవమ ! యేవగ నీవిపన్ను నాఁ
కలి దొలఁగింప నేర్తుఁ దగు
కర్జ మిఁ కెయ్యది పూని సేయఁగన్

ఇట్టులం బగునాఁకట నిల్లుసేరు
నతిథికిం దగునన్నపానాదు లొసఁగి
లేశ మేనియు మేల్సేయలేనియనడ
బ్రదిమి యేటికిఁ బుడమికి బరువుచేటు

అతిథుల నాదరించి శర
ణార్థులభీతిఁ దొలంచి దీనసం
తతిఁ గరుణించి బాంధవజ
నంబులఁ బెంచి రహించువాని దా
బ్రతుకు భవంబు వంశమును
భాగ్యము భోగము యోగమున్ జగ
త్త్రితయము మెచ్చు వానిన వ
రించుఁ గదా యపవర్గలక్ష్మియున్

కూఁట నెర లేదు వే ఱొక
చోటికిఁ జని దానిఁ దేరఁ జొప్పడ దంచున్
గూటి కిటు దేవురించు వ
నాటు హతాశుని బొనర్చు టనుచితము గదా

కావునఁ దప్పక వీనికి
నీవలె నాహార మిప్పు డిందులకై యే
నావంతయుఁ జింతింప క
నావిలభావంబుతో మదంగము నిత్తు

ఉర్విని బెక్కునాళు లిటు
లున్నను గల్గు ఫలం బదేమి సీ
చర్వితచర్వణంబ కద
సంసృతి; మిత్త్రియు వెంట నంటి తా

గర్వము మీఱ మ్రింగుటకుఁ
గాచియ యున్నది భీకరాస్యమున్
సర్వము విప్పి; రేపయినఁ
జావున కొల్లక డాఁగ వచ్చునే

మలభూయిష్ఠం బతిచం
చల మగుమేనన్ బవిత్ర శాశ్వతతమ కీ
ర్తి లభించు నింతకంటెను
గలదే లాభంబు చక్కఁగాఁ దలపోయన్

పరహితమున కెవ్వఁడు తన
శరీర మర్పించు నతఁడె శాశ్వతలోక
స్థిరవాసి యంచు ధార్మిక
శిరోమణులు సెప్పరే విశిష్టచరిత్రుల్

ఇట్లు నిశ్చయించి తనప్రాణప్రయాణసన్నాహంబు నర్ధాంగికిం దెలుప నెంచి వాగురాబద్ధయై తన మొగమ్మునంద చూడ్కి నిలిపి యున్నయిల్లాలిం జూచి

ప్రేయసి! బోయవాంఛితము
వింటివె సీతు వడంపఁ గూటికిం
దోయిలిసాఁచె వీఁ డితని
దుర్భరవుంగోదఁ దీర్ప గూఁటియం

దేయశనంబు లేదు గద !
యింటికి వచ్చినవిందు నిస్పృహన్
బోయిన సర్వపుణ్యములుఁ
బోవక నిల్చునొకో తలంపఁగన్

అట్లగుట నిక్కిరాతునాహారమునకు
నవ్వన మొనర్తు నాదు హేయంపుఁదనువు
వగవకుము నావియోగంబు వగచి వగచి
పరమధర్మజ్ఞ ! నీకుఁ జెప్పంబ నేమి

ఓవనిత ! బోయచే నీ
వేవిధమున నేని సమసె దిపుడో రేపో
కావున నా వెనువెంటన
నీవును రాఁగలవు నీకు నెగు లిం కేలా

అస్మదక్షిద్వయీగళితాశ్రుకణము
లబల ! నీ కెఱిఁగించు నాయరుగుసరణి
లలితలావణ్యముక్తాఫలంబులట్లు
చెలువుగుల్కుచు లేఁతపచ్చికబయళ్ల

అనిన నప్పొంటిగువ్వ దుస్సహ దురంత దుర్దాంత
భర్తృమరణవృత్తాంతంబు నాలించి వెనువెంటన
అతిదుఃఖప్రభవంబును
బ్రతిబద్ధేంద్రియము నగుచు భాసిలు మూర్ఛన్

బతిమరణంబుం జూడక
స్మృతిచెడిపడియెఁ గృతోపకృతిచందమునఁ
అంత నమ్మృగపావురం బిదియె యద నని తలంచి
యతిథిం బొడగాంచి

అన్నా ! తోఁచె నుపాయ మొండు భవదీ
యక్షుద్వ్యథఁ దీర్ప నిం
క న్నీ విందుకయుం దలంకకుము నా
కాయంబు నర్పించి యా
పన్నుఁ ని న్నలరింప నెంచితిఁ గృపా
భావంబునఁ దీనిఁ గొ
మ్మెన్నండే నిటువంటివంటకము నీ
కేరే సమర్పించిరే

అనిపల్కి
తడయక మండునగ్గికిఁ బ్ర
దక్షిణపూర్వకమైనవందనం
బిడి భవబంధము ల్తెగనె
కించుక జంకును గొంకు లేక న
లడయును దేఱిచూచి విహ
గంబు గుభాలున మంటలోపలం
బడె వనవృక్షకోటి హిమ
బాష్పకణంబులు విజ్జరాల్పఁగఁ

సర్వవల యాజ్ఞభవ కం
దర్పగురు ప్రముఖదేవతాగణ మబ్రా
బేర్పడ మెచ్చ ఖగం బా
త్మార్పణ మొనరించె నిట్టు లతిథికి నదిరా !

అగ్గిలో నివ్విధిన్ మ్రొగ్గి మగ్గుచున్న
పుల్గుఁ బొడగాంచి విస్మయంబున మునిం
నిట్టనిలుచుండి బోయ నిర్నిమిషదృష్టిఁ
జేష్టలం దక్కి యొక్కింతసేపు గడపి

ఇమ్మెయిసాహసంబు గల
దే ! విలసత్కరుణారసార్ద్రచి
త్తమ్మున ని ట్లొసంగునె ప
తంగము స్వాంగ; మహాహా ! విహం[illegible]
ఘమ్మున దీని కీడగు ఖ
గంబు జగంబున నున్నదొక్కొ ని
క్కమ్ముగ నెక్కవేలు పగుఁ
గాక కపోత మనంగఁ జెల్లునే

కటకటా ! జ్వలదగ్నిశిఖాకలాప
మొగసి తనకోమలాంగంబు నేర్చుచుండ
నెట్లు సైరించె నాబాధ నీపులుంగు
కొఱలునావేశమున మేను మఱచె నోటు

అగ్గల మైనసీతువున
    నంగము కొంకరవోవ మృత్యువున్
దగ్గఱి యున్నన న్నని హా
    టాహాయటఁ బల్లెకు నేగి ముక్కుతో
నగ్గిని దెచ్చి కోటరము
    నందలి గూఁటిని గాల్చి నాచలిన్
దగ్గనొనర్చి కూర్చెను గ
    దా! ముద మియ్యది నాకు ముందరన్

కట్టా! దీనం దనియక
పెట్టుము నా కన్న మనుచుఁ బీడించితి లేఁ
బిట్టన్ దుట్టతుదకు నా
పొట్టం బెట్టుకొని నీచపుంగతిఁ గంటిన్

లోకు లీకరణిం బ్రాణిలోకమునకు
మేలు గావించుచుండ్రు కాఁబోలు సతము
పుట్టువుం దొట్టి యుపకృతిపొంతఁ బోని
కట్టిఁడిని నేను నా కెట్టిగతులు గలవో

భగవంతుఁడు న న్నేటికి
జగమునఁ బుట్టించె నాదుజన్మంబునకున్
దగుఫల మెయ్యది యని లో
వగవక నాజీవనమ్ము వ మ్మొనరిచితిన్

ధర్మశాస్త్రజ్ఞు లెల్ల రెద్దానిఁ బరమ
పాతకనిదాన మిది యని పల్కుచుందు
రట్టిహింసయ నా వ్రతం బయ్యె నెపుడు
నకట ! నాపాప మేనాఁటి కడఁగిపోవు

పొదుగుశుకాంగనన్ జదివి
 బుట్టను బెట్టితిఁ దల్లిదండ్రులన్
వదలనిగోరువంక మెడ
 వంచితిఁ ద్రుంచితిఁ గుంజసీమలన్
బొదలుకపోతదంపతులఁ
 బొంగుచు నేసితిఁ జూఁడిమోపునన్
గదలనిలేడిపిండుఁ బెఱ
 కల్మషముల్ దడవంగ నేటికిన్

శాకాదుల మెసవి యసం
ఖ్యాకము లగుభూతములు సుఖస్థితిమై నీ
లోకమున లేవొకో యవి
వేకమ్మున నేన యిట్టివెంగలి నైతిన్

ఉత్తమమానవజన్మం
బెత్తియు నేఁ జెడితి జ్ఞానహీనుఁడ నై; లో
కోత్తరచరిత్రఁ బుల్గు బు
ధోత్తంసస్తోత్రమునకు యోగ్యం బయ్యెన్

స్వార్థమును వీడనాడి పరార్థమునకు
నర్థమును మానమును మేని నప్పగించు
పుణ్యమూర్తి చరిత్రంబెపో సమస్త
జగతి కాదర్శమై సుప్రశస్తిఁ గాంచు

మంజులంబుగఁ బెక్కుధర్మములు వల్కి
చేఁతలం దొకఁడే ననుష్ఠింపలేని
వదరుఁబోతుల కేఁక సిగ్గువచ్చుఁ గాత
మేత దల్పకపోతవిఖ్యాతచరిత

క్షుద్రుఁడనై గాఢతమో
నిద్రారతి నున్న నన్ను నిర్వ్యాజకృపా
ముద్రితహృదయంబునఁ గడు
భద్రంబుగ మేలుకొల్పెఁ బక్షి గురుండై

తగుబుద్ధి సెప్పెఁ బావుర
మిఁక మానెద జీవహింస నెడఁబాసెద నీ
చగుణంబులఁ గామంబులఁ
దెగటార్చెద విడుతు సంసృతిన్ బాపగతిన్

గురువుల సేవించెద నీ
శ్వరతత్త్వ మెఱింగెదన్ భవంబులఁ ద్రుంతున్
నిరుపమ నిరుపద్రవ సు
స్థిరతర కైవల్యసౌఖ్యసిద్ధి రహింతున్

అని పెక్కుభంగుల విచారించి యంతరంగంబునఁ
బొంగి పొరలు వైరాగ్యభాగ్యంబునంజేసి హింసా
వృత్తమ్ము నెడఁబాసి తుచ్ఛంబు లగువిషయోప
భోగంబుల రోసి తురీయపురుషార్థంబునంద డెం
దంబు పదిలపఱిచి యుండె నయ్యవసరంబున

వలఁ జిక్కి యున్న పుల్గులు
చలిగాలికి నడలి తాళఁజాలక జీవం
బులమీఁదియాస లెల్లం
దొలఁగ విలాపించుచుండె దుర్భరచింతన్

ఆయార్తనాదములు విని
బోయం డెద మివుల జాలి పొంగారఁగ నా
రాయణ ! నారాయణ ! నా
రాయణ ! నాపాప మెక్కరణి రూపడఁగున్

అనుచు నవ్వలం గదిసి

మొలఁగల కత్తి దీసి వల
ముక్కలు ముక్కలు చేసి యుచ్చులన్
బలితము లైనచిక్కములఁ
బట్టి రయంబునఁ గోసి కాల్వలై
జలజల నశ్రుతోయములు
జాల్కొనఁ బుల్గుల నెల్ల నల్లవో !
వెలలిచె నేఁటి కెంతటి వి
వేకము గల్గెఁ గసాయిబోయకున్

అంత నతండు తన కొదవినయొఱుకబలిమిం బార లౌకికచింతాసాగరనిమగ్నుం డయి యంద నిలువంబడి యుండెఁ - బదంపడి బంధవిముక్తిం గనినవిహంగంబులు మెల్లమెల్లన ఱెక్కల నల్లార్చుచుఁ బరిసరతరుశాఖల నధిరోహించెఁ - బిదప మూర్ఛామగ్నయై యొడ లెఱుంగక పడియున్నకపోతి యప్పుడ మేల్కొని యున్మిషితలోచనయై నలువలంకులఁ గలయం దిలకించి చెలువునిం గానక

జీవితనాయక ! నీ వు
న్నావొకొ జీవంబుతోడ ; నాతికి యుష్మ
త్పావనరూపముఁ జూపఁ గ
దే ! వల్లభ ! యంచు లేచె ధృతి దూరము గన్

లేచి యనలంబుకడ వ్రాలి చూచె నందు
లీన మగుచున్నమగని సుజ్ఞానఖనిని
చూచినంతనె శోకంబు చుట్టుముట్ట
నిట్టు విలపించెఁ గానయు బిట్టు వగవ

వల్లభ ! వల్లభ ! మంటం
ద్రెళ్లితె యీదీనురాలిది క్కెవ్వరుగా
నుల్లంబునం దలంచితి
చెల్లరె ! నీ కింతకఠినచిత్తము తగునే

ఇది భవదధీనజీవిత
గద! దీనిని డించి పోవఁగా నకటా! నీ
హృదయ మెటు లియ్యకొనె నా
కెది తెరు వికఁ జేయుకార్య మెయ్యది నాథా!

నాకడుపు నిండుటకు మును
నీ కుక్షిం జూడ వెపుడు నే నించుక బా
ధాకలిత మైన నూర్వవు
నీకూరిమిపేరిమి న్గణింపఁ దరంబే

లలితలావణ్య పల్లవవితానలతాంత
సముపేతమంజుకుంజములయందు
గ్రావప్రసవన్నదీకమలశీకరసిక్త
శీతలాద్రిప్లవశ్రేణులందు
బాలరసాలద్రుజాల కోమలలతా
స్తోమాంచి తారామసీమలందు
సుందరవికచారవిందమందిరదీర్ఘి
కామనోహరతీరభూములందు

నిరుపమవిశుద్ధహర్షవార్నిధితరంగ
డోలికాపంక్తులందు నూయేల లూఁపి
నన్ను మదిఁ దేల్చినట్టి నీనవ్యలీల
మఱతునే నాథ! యెన్నిజన్మముల కైన

పతిమరణానంతర మీ
క్షితి నొక్క నిమేష మేని జీవనయాత్రన్
సతి గడపుట దుస్సాధం
బతిదుష్కర మని యెఱుంగవా హృదయేశా !

కుసుమకోమల మైన నీగొనబుమేను
వీతిహోత్రున కెట్టు లర్పించి తకట !
యతిథిసేవాపరాయణం బైన నీదు
చిత్త మెంతకుఁ బెరరేచె జీవితేశ !

నేన నీకంటెమును మరణింతు నంచు
నాకొఱకుఁ గుందితివి గదా నాథ! నీవు
తుదకు నాకంటెమును నీవ త్రుంగి తకట!
ఏగడియ కెద్ది మూఁడునో యెవ్వఁ డెఱుఁగు

మూర్ఛయం దున్ననన్ను గన్మొఱఁగి యిదియ
సమయ మని యెంచి క్షణభిన్నసౌహృదుండ
వగుచు న న్నిట డించి నీ వమరపురికిఁ
జేరఁ దలఁచితె నీ కిట్టిచేఁత తగునె

“సుదతీ ! నామది నుండె దీ వెప్పుడు” నం
చున్ మత్ప్రియం బాట కీ
వెది భాషించితి దానిఁ గైతవముగా
నే నిప్పు డూహింతు న

య్యది నాథా! మెఱమెచ్చు గానియెడ నీ
వంగచ్యుతిం జెంద నం
దదె నాదేహ మొకింతభంగము
నహా! తర్కంబులింకేటికిన్

అని భర్తృమరణసంజనితదుఃఖాతిరేకంబునఁ బెక్కు భంగులఁ గొంతతడవు పనవి పనవి పదంపడి యొఱుక తలచు గల దగుటం జేసి నా కింక నెద్ది కర్తవ్య మని యూహించి తా మున్ను విన్నసతీధర్మంబుల సంస్మరించి

మగని ననుగమించి మరణించునిల్లాలు
పతియుఁ దానుఁ బుణ్యగతుల కేగి
యతులసౌఖ్యపదవి నంది భవంబులఁ
ద్రెంచు నంచు బుధులు దెల్ప విందు

కావున జీవితేశ్వరు నెయెదుటయ నా కిపు డవశ్యాచరణీయం బని నిశ్చయించి తేని నుద్దేశించి

నీయొడలిలోన నగపాలు నిలిపి బోయ
కప్పన మొ్మనరింతె శేషాంగ మిట్లు
దీనఁ గల్గునె పూర్ణాతిథేయసుకృత
మతిథి కర్ధాన్న మిడుట న్యాయంబె నాథ!

నీయనుపమవితరణమున
బోయకు నుదయించె సుప్రబోధము దానన్

నాయురులఁ ద్రెంపె నాతఁడు
పోయె దురంతంబు నాదు పుణ్యముకతనన్

సురుచిరనందనవిహారీ
పరిరంభణములకు నీవు పొల్పడుటకు ముం
దరుదెంచి నిన్నుఁ గూడెద
నఱ లేనిమనంబుతోడ ననలాధ్వమునన్

నెలతో వెన్నెల దొలఁగున్
జలదముతో నరుగు మెఱుపు చాసలు తమభ
ర్తల ననుగమించువా రని
తెలిపెడిని విచేతనములుఁ దెల్లము గాఁగన్

రమ్యకుసుమంబ వీవు సౌరభమ నేను
నిండునెల వీవు పండువెన్నెలను నేను
పదమవీవు తదర్థసంపదను నేను
కలదె యన్యోన్యవిప్రయోగంబు మనకు

అని పలికి సన్నగిల్లుననలంబు చేరువచిదుగుల నెగఁ
ద్రోచి దరికొల్పి యావేశవికాసహర్షంబులు ముప్పిరి
గొన నిప్పం జుట్టివచ్చి

ఉల్లమునం గపోతవిభు
నుజ్జ్వలమూర్తిఁ దలంచి నిల్వెమో

వల్లభ ! పోకు పోకు మిదె
వచ్చితి వచ్చితి నంచుఁ బల్కుచున్
నల్లవొ ! మంటలో దుమికి
నాథునిడాపటఁ బవ్వళించి తాఁ
ద్రెళ్ళె జగంబునన్ నిజస
తీత్వము నెల్లరు మెచ్చునట్లుగన్

అంత నగ్గువ్వ జవ్వని

నవ్యప్రభావిభాసుర
దివ్యవిమానంబు నెక్కి దీపించుపతిన్
భవ్యగుణుఁ గూడి సజ్జన
సేవ్యం బగు నాకమునకుఁ జివ్వన నేగెన్

అచ్చట నచ్చర లెదురై
వచ్చిరి స్వాగతము నడిగి వాలినమోదం
బచ్చుపడ నమ్మిథునమున
కిచ్చిరి హారతులు విబుధు లెల్లఁ జెలంగన్

నందనవన హరిచందన
మందారాదికసురద్రుమముల నమందా
నందంబు చింద నప్పలుఁ
గుందోయి సుఖించుచుండెఁ గూరిమిపేర్మిన్

బోయఁ డిట నట్లు చనినకపోతయుగళి
వర్తనమ్మును గాంచి వహ్వా యటంచు
మెచ్చి తానును నట్లుగా నిచ్చగించి
తుచ్ఛదేహాభిమానంబుఁ ద్రుంచి వైచి

ఆలుబిడ్డలమీఁదియాసల విడిచి
పోల నైహికబంధముల నెల్లఁ గోసి
యఖిలేంద్రియమ్ముల నాత్మ నడంచి
నిఖిలేశు నెడఁదలో నియతిమై నిల్పి
ముక్తకేశుం డయి మునివృత్తిఁ దాల్చి
ముక్తికాంతాకరమ్మును బట్ట నెంచి
రయమున దుర్గమారణ్యంబు సొచ్చి
పయనమయ్యెను మహాప్రస్థానమునకు

నిడు వాలిక ముండులు తన
యొడలిం గదుఁ జీల్చి నెత్తురుడుగక పడఁగన్
దడుపుచు నుండ నతం డది
యెడఁ దడవక నడుచుచుండె నెడలనికడఁకన్

ఇట్లు లయ్యెలుకుజెట్టి యెట్టిబెట్టిదంపుటిక్కట్టుల నేని సరకుగొనక దీక్షాబలంబున గిరిసరిదరణ్యంబు లనేకంబులు గడచి పుణ్యభూమి యనునాస నుత్తరాశకభిముఖుం డై పోవం బోవ

దావానల మొక్కయెడన్
ద్యావాభూమ్యంతరమ్ము నలమికొని వన
శ్రీ వోవఁగఁ దీండ్రించుచు
నావిమలాత్మునకు బోయ కడ్డం బయ్యెన్

అతఁ డందుల కెంతయు సంతసించి

ఓపరమేశ్వర మత్కృత
పాపంబుల నెల్ల సైఁచి భవసంబంధి
వ్యాపారముఁ బాపఁగదే
నీపాలం బడితి దిక్కు నీవ దయాబ్ధీ !

అని ప్రార్థించుచు నించుక
యనుమానము లేక తద్దవానలమం దా
య్యనచొచ్చి మైఁ దొడఁగి పా
వనదేవత్వంబు వడసి వన్నియ కెక్కెన్ ౧౯౧